# 2

# దేవుని జ్ఞానము అవసరమైయున్న ఓ సంఘము

## (1 కొరింథీయులకు 1:18-2:16)

కొరింథీ సంఘమునకు జ్ఞానమనేది ఎంతో ప్రాముఖ్యమైన విషయమైయున్నది; దాని సభ్యులు గ్రీకులవలె[1] జ్ఞానము ఎక్కువ విలువగలదని ఎంచిరి. వాస్తవానికి "తత్వ శాస్త్రము" – అక్షరార్థముగా "జ్ఞానమును ప్రేమించుట" అని అర్థం – ఇది గ్రీకు విద్యాభోదనలో ఒక భాగమై ఉంది. జ్ఞానముపై కొరింథీయులు ఎంత విలువను కనుపరచారో 1 కొరింథీయులకు 1:18–2:16లో ప్రతిబింబిస్తుంది. ఈ వాక్య భాగములో "జ్ఞానము" మరియు "బుద్ధి"గా (NASBలో) ముప్పై వచనాలలో యిరవైసార్లు కనిపించగా[2] ఆ పదాలకు వ్యతిరేకమైన వెఱ్ఱితనము ఆరు సార్లు కనిపిస్తుంది. పౌలు కొరింథీయుల హృదయములకు అత్యంత సమీపమైన విషయాన్ని గూర్చి చర్చిస్తున్నాడు. "గ్రీకు దేశస్థులు జ్ఞానమును వెతుకుచున్నారని" (1:22బి) ఆయనకు తెలుసును. నేడు ప్రజలు కూడా కొంత గ్రీకు దేశస్థులవలే ఉన్నారు. మనము కూడా జ్ఞానమును వెతుకుతున్నాము, లేదా మనము కనీసము తెలివైనవారమైయుండాలని లేదా బాగా విద్యావంతులైయుండాలని కోరుకుంటాము. ఎవరు కూడా వెఱ్ఱివారిగా లేక బుద్ధిహీనులుగా ఉండాలని కోరుకోరు.

ఏది ఏమైనప్పటికి, పౌలు జ్ఞానముతో అనగా కనీసము గ్రీకు దేశస్థులు అన్వేషిస్తున్న జ్ఞానము లేదా మనలో అనేకులు కూడా కావాలనుకుంటున్న దాని కోసరము పరవశుడు కాలేదు. ఆయన ఈ లోక జ్ఞానమును గూర్చి మాట్లడుచున్నాడు (1:20బి) మరియు దానిని "ఈ లోక జ్ఞానము" (2:6) కాని వేరొక జ్ఞానముతో పోల్చుచున్నాడు. పౌలు మొదట దానిని త్యజించమని కోరుతూ రెండవదానిని ఆలింగనము చేసుకొనుమని కోరుకొనెను.

ఈ రెండు రకముల జ్ఞానమును మన మధ్యగల భేదము లేదా వ్యతిరేకతను గూర్చి ఆలోచిస్తున్నప్పుడు మనము "నేను ఎంత జ్ఞానముగలవానిని" అని మరియు "నేను ఏ రకమైన జ్ఞానమును కలిగియున్నాను?" అని మనలను మనము పరీక్షించుకొనవలెను.

### లోక జ్ఞానము (1:18–2:5)

18వ వచనము కొరింథీ సంఘములో ఉన్న విభజన అనే సమస్యకు ప్రాథమిక పరిష్కారమును అందించుచున్నది: రక్షణయనేది మానవ జ్ఞానమునుండి వచ్చినది కాదు, కానీ సిలువ ప్రకటనయను "వెఱ్ఱితనము" యొక్క ఫలితము! అటు తరువాత పౌలు ఈ లోక సంబంధమైన జ్ఞానమును గూర్చి మాట్లాడుచున్నాడు (1:19, 20).

#### లోక సంబంధమైన జ్ఞానము విభజనకు దారితీయును

ప్రజలు ఈ లోక సంబంధమైన జ్ఞానమునకు ఎక్కువ విలువను ఇస్తారు, కానీ పౌలు దానిని తిరస్కరించాడెందుకు. ఆ జ్ఞానము కొరింథీ సంఘములో విభజనను కలుగజేసింది గనుక తిరస్కరించాడు. సంఘ సభ్యులు మనుష్యులను – పౌలు, అపొల్లో, లేదా పేతురులను

అనుసరించుచున్నారు. వారు ప్రకటించుచున్న వాక్యముకంటే ప్రకటించువారికే ఎక్కువ ప్రాధ్యాన్యతను ఇచ్చిరి. బహుశ వారిలో ప్రతివారు ఎక్కువగా జ్ఞానవంతులైయున్నారా? లేదా ఎవరు మంచిగా మాట్లాడగలరో అనేవాటిని ఆధారముగా చేసుకొని అలాంటి మనుష్యులలో ఎవరిని అనుసరించాలో నిర్ణయించుకునియుండవచ్చు. సభ్యులు బహుశ "నన్ను ప్రోత్సహించుచున్నాడు, నాకంటే జ్ఞానవంతుడని"; లేదా "నా సువార్తికుడు నీ సువార్తికునికంటే వాక్చాతుర్యముగలవాడని" తర్కించుకొని యుండవచ్చు. లోక సంబంధమైన జ్ఞానము ప్రాముఖ్యమైనది కాదని వారు నేర్చుకొనవలసినవారైయున్నారు. వాస్తవానికి అది సువార్తను అంగీకరించడానికి అడ్డంకియైయున్నది.

కొరింథీయుల జ్ఞానమును గూర్చి సరియైన విధానములో అర్థము చేసుకునే విధముగా పౌలు ఏమి చేశాడు? ఆయన గ్రీకు దేశస్థులు విలువైనదిగా ఎంచుచున్న జ్ఞానమునకును మరియు దేవుడు అందించిన జ్ఞానమునకు మధ్య వ్యత్యాసమును తెలియజేసెను. ఆయన ప్రకటన యొక్క శక్తి అప్పటికే "వాక్చాతుర్యమందు కాక" అని ఆయన ముందే చెప్పియుండెను (1:17; "జ్ఞానయుక్తమైన మాటలు"; NRSV[3]). ప్రజలు తనను వ్యక్తిగతంగా వెంబడించరాదని చెప్పియుండెను. "దేవుడు జ్ఞానుల జ్ఞానమును నాశనము చేతును విలువగల వివేకమును శూన్యపరుతును" (1:19)[4] అని చెప్పిన పాత నిబంధన గ్రంథపు ప్రవచనాలు సువార్తను అనుభూతిలో నెరవేర్చబడినవని పౌలు చెప్పుతూ ముందుకు సాగెను.

## సిలువ సువార్తను ప్రకటించుటద్వారా దేవుడు లోక సంబంధమైన జ్ఞానమును నాశనము చేయును

దేవుడు, 19వ వచనములో చెప్పినట్లుగా జ్ఞానుల జ్ఞానమును ఎట్లు నాశనము చేయును? పౌలు దానిని యిలా వివరించాడు 1:21–25, "సువార్త ప్రకటనయను వెఱ్ఱితనముచేత" (1:21; "సువార్త ప్రకటనయను వెఱ్ఱితనము చేత"; KJV) పాపులను రక్షించి "జ్ఞానుల జ్ఞానమును" దేవుడు నాశనముచేయును. 21వ వచనములకు ప్రకటించబడుటయనే క్రియ కాక – ప్రకటించబడినదానిలోని సంగతి – అనగా సందేశము ప్రత్యేకపరచి చూపబడింది.

వాస్తవానికి, సందేహవాదులకు కనిపించినట్టు మొదటి శతాబ్దములో శ్రోతలకు ఈ విషయం వెఱ్ఱితనముగా కనిపించలేదు. "సిలువను గూర్చిన వార్త, *నశించుచున్నవారికి* వెఱ్ఱితనము" అని పౌలు చెప్పాడు (1:18; నొక్కి చెప్పింది నాది). అతడు మరలా యిలా అన్నాడు, "యూదులు సూచక క్రియలు చేయమని అడుగుచున్నారు గ్రీకు దేశస్థులు జ్ఞానమును వెదకుచున్నారు. అయితే మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము ఆయన *యూదులకు ఆటంకముగాను అన్యజనులకు వెఱ్ఱితనముగా ఉన్నాడు*" (1:21, 23; నొక్కి చెప్పింది నాది). అలాగే ఆయన యూదులు ఈ ఆలోచన గూర్చి కొంత ఇబ్బంది పడిరి లేదా ఆటంకపర్చబడిరి. ఎందుకనగా సిలువ వేయబడిన మెస్సీయాను వారు ఊహించలేకపోయిరి. ఒక ఖైదీ కేంద్రబిందువుగా ప్రకటించబడుచున్న సందేశము అనుసరించుట అన్యజనులకు వెఱ్ఱితనముగా ఉంది.

యూదులకును మరియు గ్రీకులకును ఈ సిలువ సందేశము వెఱ్ఱితనముగా తోచిననూ విశ్వసించువారికి అది రక్షణ సందేశము. సువార్త సందేశము దేవుని యొక్క గొప్పతనమును వ్యక్తపరుస్తుంది: ఏది ఆయనకు "వెఱ్ఱితనముగా ఉన్నదో"[5] జ్ఞానవంతులు కూడ చేయలేనిదానిని

అది చేయును.[6]

## దేవుని జ్ఞానము యొక్క ఫలములు

*సందేశము యొక్క "వెఱ్ఱితనములో" కొన్ని ప్రాముఖ్యమైనవి దాగియున్నవి.* సిలువను గూర్చి మానవుని యొక్క దూరదృష్టి ఎవరు రక్షించబడుదురు అనేదానిపై ప్రభావమును చూపుచున్నది. అది మన అతిశయమునకు లేదా అహంకారమునకు కారణమైన మూలమును తొలగించును మరియు మనము ఎలా బోధించుచున్నామో మరియు మనము ఏమి విశ్వసించుచున్నామో అనే దానిని నిర్ణయించును.

> సహోదరులారా, మిమ్మును పిలిచిన పిలుపును చూడుడి. మీలో లోక రీతిని జ్ఞానులైనను, ఘనులైనను, గొప్ప వంశమువారైనను అనేకులు పిలువబడలేదు గాని ఏ శరీరియు దేవునియెదుట అతిశయింపకుండునట్లు, జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములోనుండు వెఱ్ఱివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైనవారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైనవారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. ఎన్నికైనవారిని వ్యర్థము చేయుటకు లోకములో నీచులైనవారిని, తృణీకరింపబడినవారిని, ఎన్నికలేనివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు. – అతిశయించువాడు **ప్రభువు**నందే అతశయింపవలెను అని వ్రాయబడినది నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనమునాయెను (1:26-31).[7]

*దేవుని సందేశముయొక్క "వెఱ్ఱితనము" రక్షింపబడినవారిపై కొంత ప్రభావాన్ని చూపును.* ఎందుకనగా క్రీస్తు మరణము ద్వారా రక్షణ వస్తుందనే ఆలోచన వెఱ్ఱితనముగా నుండును. లోకముచే జ్ఞానవంతులుగా లేదా గొప్పవానిగా పరిగణించు అనేకులు దానిని అంగీకరించరు.

*వెఱ్ఱితనముగా కనిపించు సందేశము మానవ అతిశయోక్తికి మూలమైన ఏ కారణమునైననూ తొలగించును అనేది వాస్తవము.* "వెఱ్ఱితనముగా కనిపించువాటి ద్వారా" "బలహీనమైనవాటి ద్వారా," "ప్రాథమిక విషయాల ద్వారా," "తృణీకరింపబడినవారి ద్వారా," "ఎన్నికలేనివారి ద్వారా," మరియు "అసలు ఇంకను కానివాటిద్వారా లేనివాటి ద్వారా"[8] దేవుడు రక్షణను అందించుటకు కోరుకున్నాడు. ఎందుకనగా "ఏ శరీరము దేవుని యెదుట అతిశయింపకుండునట్లు" (1:29). "నేను దేవుని ఎలా మహిమపరచగలనో తెలుసుకొనగలిగిన తెలివైన వాడినని" ఎవరు కూడ చెప్పుకొననేరరు. తాము ఏమైనా నిరీక్షణ కలిగియుంటే అది కేవలము క్రీస్తు మరణమునుబట్టియేనని ప్రతివాడు ఖచ్చితముగా అంగీకరించవలెను: "అయితే ఆయన [దేవుడు] ములముగా మీరు క్రీస్తు యేసునందున్నారు ... ఆయన మనకు జ్ఞానమును నీతియు విమోచనమునాయెను" (1:30). మనము మనలోని ఏ మంచినిబట్టి మనకుమనమే అతిశయించకూడదు. అతిశయించువాడు దేవుడు మన కొరకు చేసినదానిని బట్టి అతిశయింపవలెను (1:31).[9]

*అలాగే సిలువ సందేశము యొక్క "వెఱ్ఱితనము" మనము ఎలా బోధించుచున్నామనేదానిని ప్రభావితం చేయును* (2:1-5). పౌలు యొక్క సందేశము ఆయన యొక్క ఉద్రేకముపై లేదా తన యొక్క జ్ఞానముపై ఆధారపడలేదు కానీ, సిలువ వేయబడిన క్రీస్తుపై మాత్రమే

ఆధారపడింది.[10]

మనము ఆయన యొక్క యోగ్యతను పరిశీలించినట్లయితే సిలువ సందేశముపై ఆధారపడుటయే అత్యంత మనోహరమైనది మరియు ప్రభావకారియైనది. ఆయన యెరూషలేములో గమలియేలు అను ఒక ప్రముఖ గురువు పాదాలచెంత శిక్షణ పొందినవాడైయున్నాడు (అపొస్తలుల కార్యములు 22:3); ఆయన బోధకుడుగా శిక్షణ పొందాడు. అంతేకాక, ఆయన గ్రీకు కవులతోను మరియు తత్వవేత్తలతోను కలసియుండుటను బట్టి బహుశ ఆయన గ్రీకు సంబంధమైన చదువును కూడా అభ్యసించియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 17:28; తీతు 1:12). ఫేస్తు పౌలు యొక్క అతివిద్యను గూర్చి మాట్లాడుచున్నాడు (అపొస్తలుల కార్యములు 26:24). పౌలు తన బోధను విద్యార్హతలపై ఆధారపడినదిగా చేసుకోవచ్చును కానీ ఆయన అలా వాటిని ఆధారముగా చేసుకోలేదు.

*వెఱ్ఱితనముగా కనిపించు సిలువ సందేశము మన విశ్వాసముపై ప్రభావితము చేయును. కొరింథీయుల* విశ్వాసము "మనుష్యుల జ్ఞానమును ఆధారముచేసికొనక దేవుని శక్తిని ఆధారము చేసికొనియుండునట్లుగా" (2:5). పౌలు సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించునట్లు తీర్మానించుకున్నాడు.

### పరలోక సంబంధమైన జ్ఞానము (2:6–16)

పౌలు వేరొక రకమైన జ్ఞానము అనగా పరలోక సంబంధమైన జ్ఞానమును గూర్చి వివరించుటకు 2వ అధ్యాయమును ఉపయోగించుకొనెను (2:6–16).

పరలోక సంబంధమైన జ్ఞానము యొక్క లక్షణాలు ఏమిటి?

*మొదటిగా, "అది యీ లోక జ్ఞానముకాదు, నిరర్థకులై పోవుచున్న యీ లోకాధికారుల జ్ఞానము కాదు"* (2:6). ఈ లోకాధికారులు పరలోక సంబంధమైన జ్ఞానమును అప్పుడును ఇప్పుడును లక్ష్యచేసినవారుకారు. వారి యొక్క నమ్మకాలు మరియు వారును "గతించిపోవుచున్నారు," అట్టిది మనకు చింత కలుగజేయకూడదు.

*రెండవదిగా, అది నిత్య జ్ఞానము, పూర్వము మర్మముగాను రహస్యముగాను ఉండెను. ఇప్పుడైతే బయలుపరచబడెను* (2:7). అది మర్మమైయుండి, అయితే ఇప్పుడు అది ప్రకటింపబడినందున అది యింకెన్నటికిని మర్మముగా లేదు; అది బయలుపరచబడెను (కొలొస్సయులకు 1:26 చూడుము).

*మూడవదిగా, యేసు కాలములోని ఆయన శత్రువులు ఈ జ్ఞానమును గ్రహింపకుండిరి* (2:8). ఈ పరలోక జ్ఞానమును వారికి తెలిసియుండినయెడల, "మహిమాస్వరూపియగు ప్రభువును సిలువవేయక పోయియుందురు."

*నాల్గవదిగా, ప్రవక్తలు వ్రాసినట్లుగా ఇప్పుడు దేవుడు వాటిని ఆత్మచే బయలుపరచెను* (2:9–11). పౌలు "దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచునో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు మనుష్య హృదయమునకు గోచరముగాలేదు" (2:9) అని యెషయా చెప్పినవాటిని జ్ఞాపకము చేసెను.[11] ఆయన ఈ ప్రవచనమును దేవుడు పరలోకములో పరిశుద్ధులకొరకు సిద్ధపరచిన వాటికి అన్వయించుట లేదు కానీ క్రీస్తునందు బయలుపరచబడిన పరలోకసంబంధమైన జ్ఞానమునకు అన్వయించెను. మరొక మాటలో చెప్పాలంటే, క్రీస్తు రాకడ సిలువపై ఆయన మరణము గూర్చిన దైవ మర్మముగా దాగియున్నది,

"అనాదికాలమందు నిర్ణయించబడినది." ఇంతకు ముందు కాలములో జీవించిన ప్రజలు ఈ మర్మమును తమంతటతాము కనుగొనలేకపోయిరి మరియు తమ సొంత కన్నులతోను చెవుల సహాయంతోను గ్రహించక పోయియుండవచ్చు. ప్రవచించక పోయియుండవచ్చు. ఎందుకనగా అది ఎన్నడునూ వారి యొక్క హృదయములోనికి ప్రవేశింపలేదు. ఏదిఏమైనప్పటికీ, ఇప్పుడు ఆ దాగియున్న మర్మము దేవుని ఆత్మచే ప్రజలకు "బయలుపరచెను," వారు మాత్రమే దేవుని మనస్సును ఎరిగియుండిరి (2:10. 11).

*అయిదవదిగా, ఇది ఎవరి జ్ఞానమైతే ఈ లోకమునుండి వచ్చినదో దేవుని ఆత్మనుండి వచ్చిన అపొస్తలుల ద్వారా పొందబడినదై ఇతరులకు అందించబడింది* (2:12, 13). పౌలు ఇక్కడ ఉపయోగించిన "మనకు" అనగా "మనము దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము." ఇది క్రైస్తవులకు కాక అపొస్తలులకును మరియు ఆత్మద్వారా ప్రేరేపించబడిన ఇతరులకు అన్వయించబడింది.[12] ఇక్కడ అత్యధికముగా గుర్తించవలసిన విషయమేమంటే, పరలోక జ్ఞానము అనగా దేవుని యొద్దనుండి వచ్చిన జ్ఞానము – ఈ లౌకికాత్మనుండి వచ్చునది కాదు (2:12), కాని దేవుని యొద్దనుండి ప్రత్యేకించి వచ్చినదైయున్నది.

*ఆరవదిగా, ఇది ప్రకృతికి సంబంధమైన మనుష్యుని నుండి పొందినది లేదా సంక్రమించినది కాదు* (2:14–16). "ప్రకృతి సంబంధమైన మనుష్యుడు" (2:14). ఆత్మ సంబంధమైన మనుష్యుని కంటే భిన్నమైనవాడు (2:15). బహుశ ఈ వర్ణన పరిశుద్ధాత్మను పొందిన అపొస్తలులతో కూడినదైయుండవలసినదై యుంది (2:12).

పౌలు ప్రకృతి సంబంధమైన మనుష్యుడు "దేవుని ఆత్మ విషయములను" అంగీకరింపక అది అతనికి "వెఱ్ఱితనముగా" ఉన్నది (2:14) అని చెప్పాడు. ఇలా చెప్పుచున్నప్పుడు ఆయన ముందుగా తెలిపిన: "సిలువను గూర్చిన వార్త నశించుచున్నవారికి వెఱ్ఱితనముగా ఉన్నది" (1:18) అను వాటివలె ఉన్నది. ఎవరైతే ఈ లౌకిక జ్ఞానముపై ఆధారపడుదురో వారు క్రీస్తు మరియు ఆయన సిలువ మరణమును గూర్చిన పరిశుద్ధాత్ముని సందేశమును నమ్మరు.[13]

దీనికి వ్యతిరేకముగా "ఆత్మీయ" – అనగా పౌలుకును మరియు దేవుడు తన మాటలను అందించిన ఇతరులును – ప్రభువు యొక్క మనస్సు ఎరిగియుండిరి ఎందుకనగా వారు క్రీస్తు యొక్క మనస్సును కలిగియున్నారు (2:16బి). ఆత్మచే ప్రేరేపించిన ఈ ఆత్మీయ పురుషులు "అన్నింటిని వివేచింతురు."[14] అనగా వారు అన్నింటికిని తీర్పు తీర్చును, దేవుని మనస్సును కనుగొనుటకును, సత్యము అసత్యముల మధ్య గల విభేదములను "విశదపరచుటకు" సామర్థ్యము కలిగినవారు. వారు ఆత్మను కలగియుండినవారు, ఎవరి చేతనైనను వివేచింపబడడు. "క్రీస్తు మనస్సును" కలిగియుండని వారు వారికి బయలుపరచబడినవాటిని ప్రశ్నించుటకును గాని లేదా విమర్శించుటకును వారికి అధికారము లేదు.

## అప్పుడును, ఇప్పుడును ఉన్న సంఘమునకు పాఠములు

*ఈ మాటలనుండి కొరింథీలో ఉన్న సంఘము ఏమి నేర్చుకొనవలసినదైయుంది?* కొరింథీలో ఉన్నవారు, వారు సువార్తకునికై కలిగియున్న విలువ లేదా మూల్యాంకనము "లౌకిక జ్ఞానమును" ఆధారము చేసుకొనుటకు బదులు పరలోక సంబంధమైన జ్ఞానముపై అనగా అపొస్తలుల ద్వారా తెలియజేయబడిన, ప్రేరేపించబడిన సందేశ జ్ఞానముపై

ఆధారపడుట నేర్చుకొనవలెనని కోరుకొనెను. సువార్తికుల యొక్క ఉద్దేశము లేదా సువార్తికుని జ్ఞానమునకు బదులు సందేశముపై తమ యొక్క ఆసక్తిని నిలుపగలిగినట్లయితే, విభిన్నమైన సువార్తికులలోగల నిష్ఠ అనే వారి యొక్క సమస్య పరిష్కరించబడి వారు ఏకమైయుందురు.

*మనమెట్లు ఈ వాక్యమును అన్వయించుకొనవలెను?* కొరింథీయులకు తెలుపబడిన ఈ సందేశము నేడు కూడ ప్రత్యేకముగా సంఘము అటువంటి సమస్యలను ఎదుర్కొనునప్పుడు తప్పనిసరిగా అన్వయించుకొనవచ్చు.

*సంఘముగా,* మనమెట్లు మన సమస్యలను పరిష్కరించుకొనుటకు మనము 1 మరియు 2 కొరింథీయుల పత్రికలోని పాఠములను అన్వయించుకొనవచ్చును. ఏదైన ఒక చిక్కును గూర్చి సంఘ నాయకులు పరిష్కారము కోరుచున్నట్లయితే వారు కూర్చుని చర్చించి వారికున్న జ్ఞానము చొప్పున ఏమి చేయాలో విరుగుడు కొరకు కొన్ని తీర్మానాలాను చేయవలెను. ఎటువంటి అడుగులు వేయాలో అనేదానిని గూర్చి సలహాలు పొందుటకు వారు కొంతమంది ప్రఖ్యాత రచయితలచే వ్రాయబడిన పుస్తకములను తిరగవేయవలెను.

సంఘ నాయకులు ఎంత కాలమైతే మొట్టమొదటిగా తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు మొదట దేవుని వాక్యమునకు ప్రాముఖ్యము ఇవ్వాలని అర్థము చేసుకొందురో అప్పుడు సమస్యలను పరిష్కరించుకొనుటకైన వారి యొక్క అంచనాలు ఎన్నడును తప్పుకావు. సంఘముగా మనము జాగ్రత్త వహించకుండినట్లయితే, దేవుని యొక్క పరలోక జ్ఞానముపై ఆధారపడక మనలను మనము మనుష్యుని జ్ఞానముపై ఆధారపడినవారిగా చేసికొందుము. సమస్యలను పరిష్కరించుకొనుటకైన ప్రాథమిక మూలమైన పుస్తకము బైబిల్ అనగా దేవుని వాక్యము! దేవుని యొక్క వాక్యమును పరిశీలించకుండా సంఘ నాయకులు సమస్యలను పరిష్కరించుకొనినట్లయితే వారు దేవుని యొక్క సంకల్పానికి వ్యతిరేకముగా చేసినట్లైతే వారు ఏమీ సాధించలేరు అని సంఘ నాయకులు తప్పక గుర్తుంచుకొనవలెను.

*వ్యక్తిగతముగా,* మన యొక్క వ్యక్తిగత ఉద్రేకము తెలిసి లేదా చదువుకై కాదుకానీ వెఱ్ఱితనముగా కనిపించిననూ దేవుని వాక్యమైన సిలువ సందేశముపై ఆధారపడవలెనని నిశ్చయించుకొనుట ద్వారా కొరింథీయులకు వ్రాసిన నియమాలను మనము వ్యక్తిగతముగా అన్వయించుకొనవచ్చు. నేడు దేవుని జ్ఞానమును పరిశుద్ధాత్ముని ప్రేరేపణవలన రాయబడిన ఆయన మాటలయందు కనుగొనగలం. మనము దేవుని సంతృప్తిపరచవలెనన్నా మరియు మన వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుకొనవలెనన్నా మనము దేవుని యొక్క వాక్యమును అనగా బైబిల్‌ను చదువవలెను, ధ్యానించవలెను, అంగీకరించవలెను.

---

సూచనలు

[1]రోమీయులు కూడ జ్ఞానమునకు విలువనిచ్చిరి. రోమా ప్రపంచము ఎక్కువగా గ్రీకు సంస్కృతిచే అల్లుకొనబడింది. పాత నిబంధన గ్రంథములో ప్రత్యేకముగా సామెతల గ్రంథము జ్ఞానమును ఘనపరచింది. కాబట్టి సంఘములోని యూదులు కూడా జ్ఞానమునకు ఎక్కువ విలువను ఇచ్చిరి. [2]2:7 మరియు 2:8 రెండు చోట్ల కూడ ఇంగ్లీష్‌లో "జ్ఞానము" అనే పదము ఇటాలిక్ అక్షరములతో వ్రాయబడింది. అలా వ్రాయుట అది వాస్తవముగా అది మూల వాక్య భాగములో వ్రాయబడలేదని అర్థం. ఆ రెండు సందర్భాలను విడిచిపెట్టినట్లైయితే, "జ్ఞానము," మరియు "తెలివి" గా తర్జుమా చేయబడిన పదము 18 సార్లు, 13 వచనాల్లో తర్జుమాచేయబడింది. [3]అక్షరార్థముగా చూసినట్లయితే ఈ పదము యొక్క అర్థము "వాక్చాతుర్యము" (Alfred Marshall, trans., *The Interlinear NASB-NIV Parallel New Testament in Greek and English* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1993], 482). [4]పౌలు యెషయా 29:14ను ఎత్తి చూపుతున్నాడు. [5]పౌలు "దేవుని

యొక్క వెఱ్ఱితనము” మరియు దేవుని యొక్క “బలహీనతను గూర్చి” మాట్లాడుచున్న (1:25), ఆయన వక్రోక్తిని ఉపయోగించాడు. లోకము దేవుని యొక్క మార్గములను వెఱ్ఱితనముగా మరియు బలహీనమైనది చేసినప్పటికి అవి మనుష్యులలోని జ్ఞానవంతులైన లేదా బలవంతులైనవారి కంటే బలమైనవై మరియు జ్ఞానవంతమైనవై యున్నవి. [6]దేవుడు తన చిత్తమును నెరవేర్చుకొనుటకు ఎన్నడును మనుష్యుని జ్ఞానముపై ఆధారపడలేదు. వాస్తవానికి, స్వస్థపరచుటకు మరియు విడుదల దయచేయుటకు ఆయన మాత్రమే బాధ్యుడని చూపించుటకు దేవుడు తరచూ వెఱ్ఱివారిని ఎంచుకొనెను. దేవుడు నామానుయొక్క కుష్ఠరోగమును బాగుచేసి (2 రాజులు 5:1–4), యెరిగొ గోడలు కూల్చుటకు (యెహోషువ 6:1–21), మరియు ఇశ్రాయేలీయుల పాము కాటును స్వస్థపరచుటకు (నిర్గమకాండము 21:4–9). దేవుడు “వెఱ్ఱి” విధానాలను ఉపయోగించెను. [7]తెలియజేయబడిన ఈ చిట్టాలోని విడిచిపెట్టబడిన విషయం “ధనవంతులు.” మీలో అనేకులు “ధనవంతులు కారు” అని పౌలు చెప్పుటలేదు. సంఘములో చాలామంది ధనికులుకారని మనము అనుకున్నను (స్పష్టముగా చూస్తే కొంతమంది పేదవారు; చూడుము 1 కొరింథీయులకు 11:21). బహుశ పౌలు ఈ విషయాన్ని విడిచిపెట్టుట ఈ పట్టణంలో కొరింథీయులలో ఎక్కువమంది భాగా ధనవంతులైయున్నారని సూచిస్తుంది. అలాగైతే? వారు అహంకారము కలిగియుండుటకు వారి యొక్క సౌభాగ్యమే ఇంకొక కారణమైయుండవచ్చు. [8]NASBలో తర్జుమా చేసినట్లు “ఎన్నికలేనివారు” అనగా ముందు పేర్కొనబడిన “వెఱ్ఱివాటిని,” “బలహీనమైనవాటికి,” మరియు “నీచులైనవారిని తృణీకరించినవారిని” అను మూడు వర్గాలను వివరించుచున్నది మరియు ఒక్కొక్కటి వ్యతిరేక స్థానములో ఉన్నాయి. [9]పౌలు యిర్మీయా 9:24ను ఎత్తి చూపుచున్నాడు. [10]“సిలువ వేయబడిన క్రీస్తును” ప్రకటించుట అనగా క్రీస్తు మరణము, సమాధి మరియు పునరుత్థానము ప్రకటించుట (1 కొరింథీయులకు 15:1–5); అలాగే దీనిలో క్రీస్తు మరణమునకు ప్రజలు స్పందించవలెను అనునది కూడ దాగియున్నది. క్రీస్తుకు సంబంధించు విషయమైన – ఉదాహరణకు సంఘము – అనునవి “సిలువ వేయబడిన క్రీస్తును గూర్చి ప్రకటించుటకు” సరిపడే విషయమని నిర్ణయించుకొనవలెను.

[11]ఈ వాక్యభాగము యెషయా 64:4నుండి తీసుకొనబడింది. కానీ “ఇది వ్యాఖ్యానమే కానీ, మరలా మరలా ఎత్తిచూపునదికాదని” J. W. McGarvey సూచించాడు. (J. W. McGarvey and Philip Y. Pendleton, *Thesslonians, Corinthians, Galatians and Romans* [Cincinnati, Ohio: Standard Publishing Foundation, n.d], 60). [12]అనేకమంది తర్జుమాదారులు అయిన W. Harold Mare, “1 Corinthians,” in Frank E. Gaebelein, ed., *The Expositor's Bible Commentary,* vol. 10, Romans-Galatians (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1976), 201. మొదలగు తర్జుమా దారులు కూడా అదే కోణమును తెలిపిరి. అపొస్తలు ఆత్మ నేర్పు మాటలను మాట్లాడిరి కాబట్టి (2:12, 13) లేఖనాలు (అనగా పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన) నోటిమాటలుగా ప్రేరేపించబడినవి. అనగా, వాక్యములోని మాటలు – కేవలము ఆలోచనలు మాత్రమే కాదు – లేఖనాలు దైవ ప్రేరేపితమైనవి. [13]ఈ వాక్యభాగమును ఆత్మచే వెలిగించబడినంతవరకు క్రైస్తవేతరుల సువార్తను అర్థము చేసుకోలేరు అని నొక్కి వక్కాణించేవారిచే నిందించబడింది. [14]“వివేచించును” అను క్రియా పదము 2:14, 15లో మూడుసార్లు కనబడుతుంది మరియు *anakrino* అనగా *krino* అను పదమునుండి వచ్చినదియు, “తీర్పుతీర్చు” అను అర్థమిచ్చు పదమునుండి వచ్చినది. ఈ వాక్యములో దీనిని మూడు తర్జుమాలు “కనుక్కొనుట,” “తీర్పుతీర్చుట,” “తీర్చ్పున” అని (KJV; NKJV); “కనుగొను,” “కనుగొనబడిన,” “పరిశీలన” అని (NRSV); “కనుగొను,” “నిర్ణయించుట,” మరియు “తీర్పు తీర్చుట” అని (NIV)గా తర్జుమా చేసాయి. ఆ పదము యొక్క అర్థము “పరీక్షించుట,” “పరిశోధించుట,” “ప్రశ్నించుట” అని W. E. Vine అన్నాడు (W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., “Judge,” in *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* [Nashville: Thomas Nelson Publishers, 1985], 336)లో “తీర్పు తీర్చు” అని ఉంది.